PRGI No: TGBIL/25/A0946

# విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక

approved by Govt of INDIA, TELANGANA

DK MEDIA

OUR SERVICES
* NEWS PAPER * DK ADS & PROMOTIONS
* NEWS CHANNEL * DK PRINTERS
* DK GRAPHICS * DK PUBLICATIONS

WE'RE HIRING REPORTERS

for more details 9440711117, www.vishalajyothi.com

వరంగల్ సంపుటి : 02 సంచిక : 26 సోమవారం, ఆగస్టు 24 2026 , పేజీలు - 4 వెల : 5 రూ/-

# అర్ధరాత్రి నుంచి ఆటోలు బంద్

## సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరిన మంత్రి పొన్నం



అర్ధరాత్రి నుంచి ఆటోలు బంద్ చేస్తామని తెలంగాణ ఆటో, యాప్ ఆధారిత సంఘాల జేఏసీ ప్రకటించింది. పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ ఛార్జీలు పెంచాలని జేఏసీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. గత 30 సంవత్సరాల నుంచి సంక్షేమ బోర్డు కోసం ఆటో డ్రైవర్లు అనేక పోరాటాలు, ఉద్యమాలు చేశారని, ఇదే ఇక చివరి ఉద్యమం అని జేఏసీ నేతలు స్పష్టం చేస్తున్నారు. ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని, సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయనున్నామని హామీ ఇచ్చారు. డీజిల్,పెట్రోల్ ఆట్?లను రేటిరోఫిట్మెంట్ చేసుకోవడానికి రూ.1.50 లక్షలు ఆర్థిక సహాయం చేయడానికి కొత్త పథకం తీసుకొస్తున్నామని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 2015 తర్వాత ఆటో చార్జీలను పెంచలేదని, పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు, వాహనాల ధరలు, నిర్వహణ ఖర్చులను పరిగణనలోకి తీసుకొని ఆటోచార్జీల పెంపుపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కమిటీలో ఆటో కార్మికుల ప్రతినిధులు, రవాణా శాఖ అధికారులు, సంబంధిత వర్గాలను భాగస్వామ్యం చేసి, అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి న్యాయమైన నిర్ణయం తీసుకుం టామన్నారు. సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఆటో కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కేబినెట్?లో ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. దీనికి అవసరమైన విధివిధానాలను రూపొందించి బోర్డు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించిన విధంగానే ఆటో కార్మికుల న్యాయమైన సమస్యలను కూడా పరిష్కరిస్తామన్నారు. సమ్మె ద్వారా సమస్యలు పరిష్కారం కావన్నారు. చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తాను హైదరా బాద్‌లో లేకపోవడం వల్ల ఆటో కార్మిక సోదరులకు హుస్నాబాద్ నుంచి విజ్ఞప్తి చేస్తున్నా అని పేర్కొన్నారు. ఆటో కార్మికులు సమ్మెకు వెళ్లకుండా ప్రభుత్వంతో చర్చించి సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు.

## మల్లారెడ్డి కాలేజీపై

# కేసు నమోదు




**హైదరాబాద్, ఆగస్టు 23 :** ప్రముఖ నటుడు రాకింగ్ స్టార్ యశ్ 'టాక్సిక్' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్ మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీలో (శనివారం) జరిగింది. ఈ ఈవెంట్‌లో ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం మధ్యలో ఒక్కసారిగా భారీ ఫ్లడ్ లైట్ స్థంభం కిందపడిపోయింది. స్థంభం పై పడటంతో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందగానే ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని వివరాలు సేకరించారు. గాయపడిన వారిని హుటాహుటిన సమీప ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ ఘటనకు కారణమైన మల్లారెడ్డి కాలేజీపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మల్లారెడ్డి కళాశాలలో టాక్సిక్ వ్యవహారానికి సంబంధించి ఈ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని మల్లారెడ్డి కాలేజీపైకేసునమోదుచేశామని వెల్లడించారు.

## నిజామాబాద్ అభివృద్ధే ధ్యేయం.. అన్ని రంగాల్లో

# ముందుకు తీసుకెళ్తాం



**నిజామాబాద్, ఆగస్టు 23:** జిల్లాలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే తపనతో ముం దుకు సాగుతున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామా బాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత జిల్లాకు ఇంజినీరింగ్, వ్యవసాయ కళాశాల తీసుకొచ్చామని, ఇప్పటికే తరగతులు ప్రారంభమయ్యాయని తెలిపారు. లింబాద్రి గుట్టపై గెస్ట్‌హౌస్ నిర్మాణం చేపడుత ఌన్నామని, రాష్ట్రంలో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్లు నిజామాబాద్ జిల్లాకే మంజూరు చేశామని చెప్పారు. హైదరాబాద్ తరహాలో నిజామా బాద్‌లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఇందిరమ్మ టవర్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. మాస్టర్ ప్లాన్ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించామని తెలిపారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితో పాటు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తున్నామని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. సహకార సంఘాల్లో పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు కల్పిస్తున్నామని చెప్పారు. బీజేపీ నేతలు నిజామాబాద్‌ను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయలేకపోయారని, ఇప్పుడు సంస్కారహీనంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆర్మూర్‌లో పామాయిల్ పరిశ్రమ రాబోతోందని, వ్యవసాయ రంగంలో నిజామాబాద్ రాష్ట్రంలోనే మేటి జిల్లాగా నిలుస్తోందని అన్నారు. జిల్లా అభివృద్ధినే ధ్యేయంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నామని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## ఆడితే చిరిగిపోతాయి,

# ఉతికితే వెలిసిపోతాయి

## - విద్యార్థులకు నాసిరకం యూనిఫారాలా?



**హైదరాబాద్:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాసిరకం యూనిఫారాలు అందిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. మాట్లాడితే ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థ అనే సీఎం రేవం త్ రెడ్డి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీసం నాణ్యమైన యూనిఫారాలు ఇవ్వలేని దుస్థితిలో ఉన్నారా? అని ప్రశ్నించారు. కొన్ని చోట్ల యూనిఫారాలు అందలేదని, అందిన చోట కొలతలు సరిగ్గా లేవన్నారు. కుట్లు ఊడిపోతున్నాయని, ఉతికితే రంగులు వెలిసిపో తున్నాయని ఎద్దేవా చేశారు. రెండు జతలు ఇవ్వాల్సి ఉండగా, చాలా చోట్ల ఒక్క జత కూడా పూర్తిగా అందలేదని ఆరోపించారు. కమీషన్ల కోసమే : రేవంత్ రెడ్డికి గుజరాత్ దళారులపై ఉన్న ప్రేమ, తెలంగాణ చేనేత కార్మికులపై లేదని మండిపడ్డారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేలా స్థానికంగా యూనిఫారాల తయారీకి ప్రాధాన్యత ఇవ్వాల్సింది పోయి, కమీషన్ల కోసం బడా కార్పొరేట్ సంస్థల నుంచి నాసిరకం యూనిఫాం లు తెప్పించి విద్యా ర్థులకు, చేనేత కార్మికులకు అన్యాయం చేశారు.

## రాజకీయ కోణంలోనే నా అమెరికా పర్యటనకు

# కేంద్రం అనుమతి ఇవ్వలేదు

- రాజకీయ కోణంలోనే తన అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదని సీఎం రేవంత్ ఆరోపణ
- కేంద్రం అనుమతి నిరాకరించిన నేపథ్యంలో బోస్టన్‌కు వెళ్లలేకపోతున్నానని వెల్లడి
- రాజకీయ కోణంలోనే తన అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేంద్రం అనుమతి నిరాకరించిన నేపథ్యంలో బోస్టన్‌కు వెళ్లలేకపోతున్నానని చెప్పారు.



**హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన అంశంలో ఊహించని పరిణామం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ముందుగా ఖరారైన షెడ్యూల్ ప్రకారం లండన్ పర్యటన ముగించుకొని, ముఖ్యమంత్రి అక్కడి నుంచి నేరుగా అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లాల్సి ఉంది. అయితే, కేంద్ర విదేశాంగ శాఖ ఆయన పర్యటనకు రాజకీయ అనుమతి నిరాకరించింది. విదేశాంగ శాఖ నిర్ణయంతో పర్యటనను అర్ధాంతరంగా రద్దు చేసుకున్న ముఖ్యమంత్రి, అమెరికా వెళ్లకుండానే లండన్ నుంచి నేరుగా హైదరాబాద్‌కు తిరుగుపయనమవుతున్నారు. ఈ మేరకు లండన్ నుంచే సీఎం రేవంత్ ఒక ప్రకటనను విడుదల చేశారు. ఖర్గేకు కృతజ్ఞతలు తెలిపిన సీఎం : గత మూడు రోజులుగా లండన్‌లో తమకు లభించిన అపూర్వ మద్దతుకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు అని సీఎం తన ట్వీట్?లో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తీవ్రంగా ఖండించిందన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ వ్యవహారంపై స్పందిస్తూ, ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం ప్రవర్తిస్తోందని, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను ఇలా అడ్డుకోవడం దారుణమంటూ తనకు మద్దతుగా నిలిచారన్నారు. తనకు కొండంత అండగా నిలిచిన పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ వచ్చాక అన్ని విషయాలపై మాట్లాడతా : అంతేకాకుండా, ఈ విషయంలో జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తనకు, తెలంగాణ ప్రభుత్వానికి అండగా నిలిచిన వివిధ రాజకీయ పార్టీల నేతలకు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. బోస్టన్ పర్యటన రద్దు కావడంతో కొన్ని గంటల్లోనే లండన్ నుంచి బయలుదేరి హైదరాబాద్ చేరుకోనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. భాగ్యనగరానికి చేరుకున్న వెంటనే విదేశాంగ శాఖ నిర్ణయం, దానికి వెనుక ఉన్న రాజకీయం, పర్యటన వివరాలకు సంబంధించిన అన్ని అంశాలపై పూర్తి సమాచారం వెల్లడిస్తానని రేవంత్ రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలపై కూటమిది


# అబద్ధాల ప్రచారం



**అమరావతి, ఆగస్టు 23 :** ఆంధ్రప్రదేశ్‌లో పాఠ శాల విద్యా రంగంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు భారీగా తగ్గిపోతున్నారని, కూటమి ప్రభుత్వం మాత్రం అబద్ధపు ప్రచారాలు చేసుకుంటోందని విమర్శిం చారు. ఈ మేరకు కేంద్ర విద్యా శాఖకు చెందిన యూడైస్ ప్లస్ (ం) గణాంకాలను ఉటంకిస్తూ సోషల్ మీడియా వేదికగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేటు పాఠశాలల నుంచి 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని ప్రచారం చేసుకోవడంపై జగన్ మండిపడ్డారు. ఇది వాస్తవమైతే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి కదా? అని ప్రశ్నించారు. కానీ, యూడైస్ గణాంకాల ప్రకారం 2023-24 విద్యా సంవత్సరంతో పోలిస్తే, 2025-26 నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 40,50,116 నుంచి 34,93,450కి పడిపోయి ందని, అంటే ఏకంగా 5,56,666 మంది విద్యార్థులు తగ్గిపోయారని జగన్ పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రైవేటు పాఠశాలల్లో విద్యాంస్థల సంఖ్య 45,53,380 నుంచి 48,40,2 96కు పెరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశా లల సంఖ్య కూడా 45 వేల నుంచి 44,222కు తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీకి నారాయణ, శ్రీచైతన్య వంటి కార్పొరేట్ విద్యా సంస్థలతో ఉన్న సంబంధాల కారణంగానే, ప్రభుత్వవ్యవస్థను ఉద్దేశపూర్వకంగా బలహీన పరుస్తున్నారని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు.

## అంతరిక్ష రంగంలో కెరీర్‌ను నిర్మించాలకునే వారు

# భారత్‌కు రావాలి



అంతరిక్ష రంగంలో కెరీర్‌ను నిర్మించాలకునే వారు భారత్‌కు రావాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఇందుకోసం తమ ప్రభుత్వం విధారనపరమైన మద్దతిస్తుందని తెలిపారు. నేషనల్ స్పేస్ డే సందర్భంగా స్పేస్ స్టార్టప్ సీఈఓలు ప్రధానితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తాము చేపట్టనున్న ప్రాజెక్టుల వివరాలను పలువురు సీఈఓలు మోదీకి వివరించారు. అనంతరం మాట్లాడిన ప్రధాని మోదీ, అంతరిక్ష రంగంలోకి ప్రవేశించి ఎంతో ధైర్యాన్ని ప్రదర్శించారని స్పేస్‌స్టార్టప్ సీఈఓలను ప్రశంసించారు. స్పేస్ టెక్నాలజీతో ప్రజా సమస్యలకు పరిష్కారాలు కనుగొనాలని వారికి సూచించారు. ప్రపంచవ్యాప్తంగా అంతరిక్ష రంగంలో ఉన్న ప్రతిభావంతులను ఆకర్షించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మోదీ వెల్లడించారు. అంతరిక్ష రంగంలో పనిచేస్తున్న 20 స్టార్టప్‌ల సీఈఓలు, వ్యవస్థాపకులతో ప్రధాని మోదీ ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయా సంస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్తు అవకాశాలు, సాంకేతికత వినియోగంపై చర్చలు జరిపారు. ఈ భేటీకి సంబం ధించిన వీడియోను మోదీ తమ ఎక్స్? పోస్టులో పంచుకున్నారు. ఎప్పటిలాగే, భారత్ అంతరిక్ష ప్రయాణంపై స్టార్టప్‌ల అభిప్రాయాలు, ఆశావహ దృక్పథం తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని ప్రధాని పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీకి దమ్మంటే తెలంగాణలో

# 'ఛత్రోంకీ గూంజ్' పెట్టాలి



**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి దమ్మంటే తెలంగాణలో ఛత్రోంకీ గూంజ్ పెట్టాలని ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్. రామచందర్ రావు సవాల్ విసిరారు. తెల ంగాణకు రావాలని రాహుల్ గాంధీని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణకు రాహుల్ గాం ధీని ఒక్క విద్యార్థి కూడా రానివ్వడని అన్నారు. తెలంగాణలో అడుగుపెడితే రాహుల్ గాంధీని విద్యార్థులే అడ్డుకుంటారని తెలిపారు. గతంలో హైదరాబాద్‌కు వచ్చిన రాహుల్ గాంధీ.. విద్యార్థులకు ఇచ్చిన హామీలు మరిచిపోయారని ఆయన పేర్కొన్నారు. ఆదివారం న్యూఢిల్లీలో ఎన్ రాంచందర్ రావు ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యార్థుల సమస్యలపై బీజేపీ కార్యాలయం ముందు రెండు రోజులు నిరాహార దీక్ష చేస్తామని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై ఈ దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.12 వేల కోట్లు ఉన్నాయని చెప్పారు. సిబ్బందికి విద్యాసంస్థలు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తమ నిరాహార దీక్షకు పోలీసులు అనుమతి ఇవ్వడం లేదన్నారు. పోలీసుల అనుమతి లేకున్నా.. పార్టీ కార్యాలయంలోనే తమ దీక్ష చేపడతామని ప్రకటించారు.

సోమవారం, ఆగస్టు 24 2026

PRGI No: TGBIL/25/A0946

విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక



# దమ్ముంటే కొండా సురేఖను తప్పించి చూడు

- కాంగ్రెస్ కథ కంచికే
- రేవంత్ రెడ్డికి సభాపక్షంలో బలం లేదు!
- తీన్మార్ మల్లన్న సవాల్
- ఆ పార్టీకి ఉరి వేసేది ఆ పార్టీ నేతలే



**హైదరాబాద్, విశాలజ్యోతి:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలు, రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల దుస్థితి, అంబేద్కర్ విదేశీ విద్యా పథకాల అమలులో వైఫల్యాలు, అలాగే బీసీలు అత్యధిక సంఖ్యలో ఉన్నప్పటికీ రెడ్డి, వెలమ సామాజిక వర్గాల ఆధిపత్యం కొనసాగుతున్న నియోజకవర్గాలపై అలాగే రాజకీయాల్లో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తిచూపుతూ పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో కనీస సభ్యత్వం కూడా లేని కొండా సురేఖ కుమార్తె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన సోదరులపై వ్యాఖ్యలు చేయగా, సభ్యత్వం ఉన్న ఎమ్మెల్యేలు సీఎల్పీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం హాస్యాస్పదమని అన్నారు. కొండా సురేఖ వ్యవహారం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసలు బలం బయటపడిందని మల్లన్న పేర్కొన్నారు. ప్రెస్ మీట్‌కు 40 మంది ఎమ్మెల్యేలను పిలిచినా కేవలం 18 మంది మాత్రమే హాజరుకావడం ఆయనకు సభాపక్షంలో ఉన్న మద్దతు ఎంత పరిమితమో వెల్లడించిందన్నారు. ఈ పరిణామాలను కాంగ్రెస్ అధిష్టానం సీరియస్‌గా తీసుకొని రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుండి తప్పించి, ఆయన స్థానంలో బీసీ నాయకుడు మహేష్ కుమార్ గౌడ్‌ను లేదా కొండా సురేఖను ముఖ్యమంత్రిగా నియమించాలని డిమాండ్ చేశారు. మంత్రి కొండా సురేఖను మంత్రి వర్గం నుంచి తొలగించాలనే చర్చలు జరుగుతున్న తరుణంలో రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యక్ష సవాల్ విసిరారు. "రేవంత్ రెడ్డి గారు.. మీరు నిజంగా మొనగాడివైతే, 'నల్లమల పులి బిడ్డను' అని చెప్పుకునే ధైర్యం మీలో ఉంటే,బీసీ బిడ్డ అయిన కొండా సురేఖను మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేసి చూపించండి" అని మల్లన్న సవాల్ చేశారు. రేవంత్ రెడ్డికి అంతర్గతంగా ఎమ్మెల్యేల మద్దతు లేదని, కాంగ్రెస్ శాసనసభాపక్షంలో ఆయన బలహీనంగా మారారని మల్లన్న ఆరోపించారు. కాంగ్రెస్‌లో రెడ్డి, వెలమ వర్గాల ఆధిపత్య రాజకీయాల కారణంగా బీసీ నాయకులకు అన్యాయం జరుగుతోందని విమర్శించారు. తెలంగాణలో బీసీలకు రాజకీయ అధికారం దక్కాల్సిన అవసరం ఉందని, బీసీ నాయకత్వాన్ని అణగదొక్కే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని మల్లన్న అన్నారు. రాబోయే రోజుల్లో బీసీ వర్గాలు రాజకీయంగా మరింత బలంగా ఎదిగి రాష్ట్ర రాజకీయ సమీకరణాలను మార్చే స్థాయికి చేరుకుంటాయని ఆయన పేర్కొన్నారు.మల్లన్న చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త రాజకీయ చర్చకు దారితీశాయి. పార్టీ అంతర్గత విభేదాలు, నాయకత్వంపై అసంతృప్తి, బీసీ నాయకత్వ డిమాండ్ వంటి అంశాలు మరోసారి రాజ కీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.విద్యారంగంపై స్పందిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశాలకు వెళ్లి ఆక్స్‌ఫర్డ్ యూని వర్సిటీని సందర్శించి తెలంగాణకు రావాలని ఆహ్వానించడం కంటే ముందుగా రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాల దుస్థితిని గమనించాలని సూచించారు. ఉస్మా నియా యూనివర్సిటీ అభివృద్ధికి రూ.1,000 కోట్లు ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు ఒక్క రూపాయి విడుదలకు సంబంధించిన జీవో కూడా జారీ కాలేదని మండిపడ్డారు. లండ న్‌లో అంబేద్కర్ మ్యూజియాన్ని సందర్శిస్తూ అంబేద్కర్ వారసత్వాన్ని గౌరవి స్తున్నట్లు చెప్పు కునే ప్రభుత్వం, ఇక్కడ దళిత నాయకుడు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్కపై పత్రికా కథనాల ద్వారా దాడులు చేయించడం ద్వంద్వ వైఖరికి నిదర్శన మనిఅన్నారు.

# వేతన కమిటీ ఆలస్యం వల్ల కార్మికుల్లో ఆందోళన



**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** 12వ వేతన సవరణ కమిటీ ఏర్పాటులో జరుగుతున్న జాప్యం వల్ల సింగరేణి కార్మికుల్లో ఆందోళన నెలకొందని ఇక ఆలస్యం చేయకుండా వేతన సవరణ కమిటీని వెంటనే ఏర్పాటు చేసి కార్మికులకు న్యాయం చేయాలని అఖిల్ భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘం జాతీయ కార్యదర్శి మాధవ నాయక్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి సంస్థను పరిరక్షించడంతో పాటు కార్మికుల హక్కులు ప్రయోజనాలను కాపాడేందుకు 12వ జాయింట్ బైపార్టైట్ కమిటీ ఫర్ ది కోల్ ఇండస్ట్రీ వేతన సవరణ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తేదీన కొత్తగూడెం సింగరేణి
కేసిఓఏ క్లబ్బులో ప్రత్యేక సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సింగరేణి కేవలం ఒక బొగ్గు సంస్థ మాత్రమే కాదని వేలాది కార్మిక కుటుంబాలకు జీవనాధారమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.50 వేల కోట్లకు పైగా బకాయిలతో సింగరేణికి ఆర్థిక సంక్షోభం ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్కో జెన్కో నుండి సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిలు సకాలంలో అందకపోవడంతో సంస్థ 50 వేల కోట్లకు పైగా బకాయిల భారా న్ని ఎదుర్కొంటూ తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిలో ఉందని మాధవ నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి వంటి కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థ ఆర్థికంగా బలహీనపడితే దాని ప్రభావం సంస్థ భవిష్యత్తుతో పాటు లక్షలాది బడుగు బలహీన వర్గాల కార్మిక కుటుం బాలపై పడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చ రించారు. అందువల్ల సింగరేణిని రాజకీయ జోక్యాల నుంచి కాపాడుతూ సంస్థకు రావా ల్సిన బకాయిలను సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకుని సంస్థ ఆర్థిక పరిరక్షణకు సమగ్ర చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా సింగరేణి పరిరక్షణ సంస్థ ఆర్థిక బలోపేతం కార్మికుల హక్కుల పరిరక్షణ 12వ వేతన సవరణ కమిటీ సాధన అనే నాలుగు ప్రధాన అంశాలపై కార్మికులు ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికుల సమస్యలపై జరిగే సదస్సుకు ముఖ్య అతిథులుగా బిఎమ్ఎస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి రామ్మోహన్ పాల్గొని సింగరేణి పరిరక్షణ, సంస్థ ఆర్థిక పరిస్థితి కార్మికుల హక్కులు 12వ వేతన సవరణ కమిటీ సాధనపై విలువైన సందేశం అందించనున్నారని పేర్కొన్నారు. అలాగే సింగరేణికి చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నాయకులు ప్రత్యేక అతిథులుగా పాల్గొని సింగరేణి పరిరక్షణ కార్మిక సంక్షేమం సామాజిక న్యాయం 12వ వేతన సవరణ కమిటీ సాధనపై తమ మద్దతు విలువైన ఆలోచనలు సూచనలు సందేశాలను అందించనున్నారు.

సింగరేణి కార్మికులు ఉద్యోగులు కార్మిక సంఘాల నాయకులు ప్రజాప్రతి నిధులు సింగరేణి పరిరక్షణను కోరుకునే ప్రతి ఒక్కరూ ఈ సదస్సుకు పెద్ద సంఖ్యలో హాజరై సింగరేణి పరిరక్షణ సంస్థ ఆర్థిక బలోపేతం కార్మికుల హక్కుల సాధన 12వ వేతన సవర ణ కమిటీ ఏర్పాటు కోసం ఐక్యంగా తమ గళాన్ని వినిపించాలని మాధవ నాయక్ పిలుపునిచ్చారు.

# నిఘా నీడలో వ్రాత పరీక్ష



**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న జూనియర్ టెక్నీషియన్(ల్యాబ్), టి అండ్ ఎస్ గ్రేడ్–డి, జూనియర్ టెక్నీషియన్(ఎక్స్–రే), టి అండ్ ఎస్ గ్రేడ్–డి పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ పిజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. జూనియర్ టెక్నీషియన్(ల్యాబ్), టి అండ్ ఎస్ గ్రేడ్–డి లో 15 ఖాళీల కు గాను అర్హులయిన 72 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా 70 మంది అభ్యర్థులు జూనియర్ టెక్నీషియన్(ఎక్స్–రే), టి అండ్ ఎస్ గ్రేడ్–డి లో 6 ఖాళీల కు గాను అర్హులయిన 7 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా ఏడు మంది హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ పిజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం(పర్సనల్) ఈఈ అండ్ ఆర్‌సి ఏజిఎం మురళీధర రావు, ఏజిఎం(విజిలెన్స్) ఎస్.వి.మురళీధర రాజు పర్యవేక్షించి పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు సింగరేణి వెబ్ సైట్ సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుందని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో ఏజిఎం(పర్సనల్)పి.వేణు గోపాల రావు, పర్సనల్ మేనేజర్ బి.సమ్మయ్య, డివైపిఎం డి.నాగేశ్వరరావు, విజిలెన్స్ఆఫీసర్స్ ఎండి.గౌసుద్దీన్, షిండే సాయినాథ్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద, ఇతర అధికారులు విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ సిబ్బంది రిక్రూట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దుకై తరలి వెళ్లిన ఉద్యోగ ఉపాధ్యాయ శ్రేణులు




**తొర్రూరు, విశాలజ్యోతి:** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడమే ఏకైక అజెండాగా రాష్ట్రవ్యాప్త ఉద్యోగ, ఉపాధ్యాయులు సమరశంఖం పూరించడం జరిగింది. ఉద్యోగ ఉపాధ్యాయులకు తమ భవిష్యత్తుకు భరోసా, సామాజిక భద్రత కోరుతూ ఈరోజు బృహత్తరమైన 'చలో హైదరాబాద్' పోరాట కార్యక్రమానికి కదం తొక్కారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు జీవితాంతం ప్రజాసేవలో తరించిన ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత ఆర్థిక భద్రత కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. కానీ, సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగ విరమణ అనంతరం లభించే పెన్షన్ జీవనోపాధికి సరిపోవడం లేదనేది వందశాతం వాస్తవం. ఈ కార్యక్రమంలో భాగంగా టిస్సిపిఎస్ఇయు రాష్ట్ర కార్యదర్శి ఆవునూరు రవి, మహబాద్ జిల్లా బాధ్యులు నాగముని, లక్ష్మీకాంత్ మాట్లాడుతూ భాగస్వామ్యం ఎంత బలంగా ఉంటే, ఫలితం అంత వేగంగా సాధ్యమవుతుందని, రేపటి మన భవిష్యత్తు కోసం, భవిష్యత్ తరాల భద్రత కోసం ప్రతి ఉద్యోగి ఈ మహాసంగ్రామంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు, పాలకులు ఇచ్చిన హామీ అమలు చేసే దాకా విశ్రమించే ప్రసక్తే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల సిపిఎస్ నాయకులు కొప్పుల నాగరాజు, చింతల సురేష్, దారావతు వీరన్న, ఆకుల శివ ప్రసాద్, బానోతు హరినాయక్, మంగీలాల్, ఎదునూరి అశోక్, ధనుంజయ, రమేష్.

రాజు, బాలరాజు, సాయి దుర్గ, శైలజ, స్వాతి, నవీన, కవిత, సంధ్యారాణి, ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రకృతిని ఆరాధించే విశిష్ట పండుగ బోనాలు



- భక్తిభావం ఐక్యతను పెంపొందించే వేడుక
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని ప్రజలంతా సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆకాంక్షించారు. లక్ష్మీదేవిపల్లి పరిధిలోని సింగరేణి బంగ్లోస్ గేటు సమీపంలో వెలసిన శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం శ్రావణమాస బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు శ్రావణ బోనాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడే గొప్ప సంప్రదాయం మన పండుగల్లో దాగి ఉందని పేర్కొన్నారు. గ్రామాలు పట్టణాలు సుభిక్షంగా ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని కోరుతూ భక్తిశ్రద్ధలతో ప్రజలు అమ్మవార్లను కొలవడం మన ఆచారమన్నారు. ఇలాంటి ఉత్సవాలు సమాజంలో సోదరభావం ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన వివరించారు. పోచమ్మ తల్లి చల్లని దీవెనలతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలు శాంతిసౌభాగ్యా లతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం మున్సిపల్ మేయర్ మూడ్ గణేష్, ఆలయ ధర్మకర్త తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో గూడెం కు పాస్‌పోర్ట్ సేవా కేంద్రం

- ప్రజలకు తీరనున్న కష్టాలు
- హెడ్ పోస్టాఫీసులో ఏర్పాటుకు చర్యలు
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని హెడ్ పోస్టాఫీసులో త్వరలోనే పోస్ట్ ఆఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రం (పిఓపిఎస్కె) ఏర్పాటు కానుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెంలో పాస్‌పోర్ట్ కేంద్రం ఏర్పాటు చేయాలని తాను కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయానికి సమర్పించిన లేఖలు సంప్రదింపులపై అధికారులు సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఈ మేరకు హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి అనుమతితో కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పీఎస్పీ డివిజన్ అండర్ సెక్రటరీకి పరిశీలన నిమిత్తం ప్రతిపాదనలు పంపించినట్లు వివరించారు. కొత్తగూడెం ప్రధాన పారిశ్రామిక గనుల వాణిజ్య కేంద్రంగా విస్తరించి ఉందని ఇక్కడి నుంచి విదేశాలకు వెళ్లే విద్యార్థులు ఉద్యోగులు నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం పాస్‌పోర్ట్ సేవల కోసం 75 కిలోమీటర్ల దూరంలోని ఖమ్మం, మహబూబాబాద్ కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోందని గుర్తుచేశారు. దీనివల్ల వృద్ధులు మహిళలు విద్యార్థులు ప్రజలు సమయం డబ్బు వృథా చేసుకుంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ అనంతరం కొత్తగూడెం ప్రత్యేక జిల్లా కేంద్రంగా మారినందున ఇక్కడే పూర్తిస్థాయి కేంద్రం అవసరమని స్పష్టం చేశారు. ఈ సమస్యను కేంద్ర మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లి అనుమతులు సాధించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నామని తెలిపారు. త్వరలోనే కేంద్రం నుంచి అధికారిక ఆదేశాలు వెలువడి పాస్‌పోర్ట్ సేవా కేంద్రం అందుబాటులోకి రానుందని కూనంనేని తెలిపారు.

# హామీలను అమలు చేయాలి

- సిపిఎం నేత పోతినేని సుదర్శన్
- కార్మికుల సమ్మెకు సిపిఎం మద్దతు




**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** ట్రాన్స్పోర్ట్ కార్మికుల సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు తెలిపారు. స్థానిక మంచికంటి భవన్లో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన ఆదివారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ అర్ధరాత్రి నుండి ఆటో కార్మికులు ప్రైవేటు వ్యాను స్కూల్ వ్యాన్లు బందును జయప్రదం చేయాలని ఈ బంద్ కు ప్రజలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు పన్నెండు వేల రూపాయలు ఇస్తానన్న ఆర్థిక సహాయం ఇవ్వాలని ఆర్టీసీ సంస్థ తరఫున ఎలక్ట్రికల్ ఆటో వాహనాలు నడపాలని చేస్తున్న ప్రయత్నం రద్దు చేయాలని రాపిడో ఓలా ఉబర్ రద్దుచేసి ప్రభుత్వమే యాప్ ద్వారా రాపిడో సంస్థను నడపాలని తదితర సమస్యల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆటోలు బంద్ చేయాలని కార్మిక సంఘాల జేఏసి పిలుపునివ్వడం జరిగిందనీ రవాణా శాఖ మంత్రి కార్మిక సంఘాలు చేపట్టిన బంద్ విరమించాలని ప్రకటనకే పరిమితం అయ్యారు తప్ప కార్మిక సంఘాల జేఏసితో ఎందుకు చర్చలు జరిపరని ప్రశ్నించారు. ప్రభుత్వం ఆటో కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఉచిత బస్సు సౌకర్యం వల్ల ఆటో కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. రవాణా రంగ కార్మికులు కుటుంబాన్ని పోషించలేక అప్పుల పాలయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, అన్నవరపు సత్యనారాయణ, కారం పుల్లయ్య, బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ ఏ నబి, నిమ్మల వెంకన్న, వంశీ, పిట్టల అర్జున్, చిలకమ్మ, వీర్ల రమేష్, గడ్డం స్వామి, భూక్య రమేష్, కోబల్, నరేష్, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో సర్పంచ్ సహా మరో వ్యక్తి అరెస్ట్



**తొర్రూరు, విశాలజ్యోతి:** తొర్రూరు మండలం మడిపల్లి గ్రామంలో ఈ నెల 19వ తేదీన జరిగిన గుంటుక రమేష్ హత్య కేసులో దర్యాప్తు కొనసాగిస్తున్న పోలీసులు, కేసులో నిందితుల పాత్రపై విచారణ అనంతరం మరో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అదే గ్రామ సర్పంచ్ రామలింగంతో పాటు కాయిత నరేష్‌ను ఈ రోజు అరెస్ట్ చేసినట్లు తొర్రుర్ పోలీసులు వెల్లడించారు.

ఈ కేసుకు సంబంధించి మరికొంతమందిని కూడా విచారిస్తున్నట్లు, దర్యాప్తు కొనసాగుతున్నట్లు తొర్రుర్ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు

## ఏర్పాటు చేయాలి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్ నగర్ :** ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 24న నిర్వహిస్తున్న ఆటోల బంద్ ను విజయవంతం చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఆటో బంద్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో కార్మికుల వెన్నముకను కాంగ్రెస్ ప్రభుత్వం విరగొట్టిందని ఆరోపించారు. కార్యనిర్వాహక ప్రభుత్వ సేవలను తెలుసుకోవడంఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు సంతోషంగా లేరని వెల్లడించారు. భార్యకు ఉచితమని చెప్పి భర్త టికెట్ ధర పెంచారని విమర్శించారు. ప్రభుత్వం కొత్త బస్సులు ఇవ్వకుండా పాత బస్సులు మాత్రమే నడుపుతున్నారని వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆటో కార్మికులతో పాటు ఆర్టీసీ ఉద్యోగులు కూడా ఆందోళన బాట పడుతున్నాని తెపారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి, రూ. 12 వేల సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఆటోల ఈఎంఐలు కట్టలేక ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వాపోయారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేంత వరకు పోరాటం చేయాలని ఆటో కార్మికులకు సూచించారు.




# నిజామాబాద్ ప్రజలకు మంత్రి పొంగులేటి

## క్షమాపణ చెప్పాలి గణేష్ బిగాల

**హైదరాబాద్ :** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిజామాబాద్‌లో 396 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇందిరమ్మ ఇళ్లుగా చెప్పారు. నిజామాబాద్ అర్బన్ ప్రజలను ఆయన మోసం చేశారని మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల అన్నారు. ఆదివార తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. నిజామాబాద్ అర్బన్‌లో ఇచ్చిన 1500 ఇందిరమ్మ ఇళ్లలో 300 ఇళ్లు మాత్రమే కట్టారు. ఆడిటో రియంలో లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చి పొంగులేటి చేతులు దులుపుకున్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డిని పక్కన కూర్చోబె ట్టుకుని కేసీఆర్ ఇళ్లు కట్టలేదని చెప్పడం విడ్డూరంగా ఉందన నారు. బాన్సువాడలో 11, 0 00 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేసీఆర్ హయాంలో కట్టారని గుర్తు చేశారు. నిజామాబాద్‌లో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు బయ టపడింది. చివరలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ధర్నా పేరుతో 50 మందితో హడావుడి చేశారన్నారు. బీఆర్ఎస్ వాళ్లను మాత్రం హౌస్ అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. 22 ఎ విషయంలో రాష్ట్రం మొత్తం రగిలిపోతుంది. స్వయంగా సీఎం ఇళ్లు 22 ఎ లో పడింది. 22 ఎ డబ్బులు వసూలు చేసే మిషన్ గా మారిందని మండిపడ్డారు. సీఎంకు, మంత్రుల మధ్య సఖ్యత లేదు. మంత్రులకు ,ఎమ్మెల్యేలకు సఖ్యత లేదని పేర్కొన్నారు. కొండా సురేఖ కుమార్తె సీఎంపై అవినీతి ఆరోపణలు చేశారు. మంత్రులు కమీషన్ల పేరుతో దండుకుంటున్న విషయం అందరికి తెలుసన్నారు. కాంగ్రెస్, బీజేపీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఉందని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు.

నిజామాబాద్ ప్రజలకు మంత్రి పొంగులేటి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సుమిత్రానంద్, అల్లీ పురం వెంకటేశ్వర్ రెడ్డి ,మన్నె గోవర్ధన్ రెడ్డి , బొమ్మెర రామమూర్తి ఉన్నారు.



### టాక్సిక్ సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్
### ప్రమాదం మల్లారెడ్డి కాలేజీపై కేసు నమోదు




**హైదరాబాద్:** ప్రముఖ నటుడు రాకింగ్ స్టార్ యశ్ 'టాక్సిక్' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్ మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీలో జరిగింది. ఈ ఈవెంట్‌లో ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం మధ్యలో ఒక్కసారిగా భారీ ఫ్లడ్ లైట్ స్థంభం కింద పడిపోయింది. స్థంభం పై పడటంతో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందగానే ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని వివరాలు సేకరించారు. గాయపడిన వారిని హుటాహుటిన సమీప ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ ఘటనకు కారణమైన మల్లారెడ్డి కాలేజీపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మలారెడ్డి కళాశాలలో టాక్సిక్ వ్యవహారానికి సంబంధించి ఈ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని మల్లారెడ్డి కాలేజీపై కేసు నమోదు చేశామని వెల్లడించారు. ఈ ఈవెంట్‌లో తొక్కిసలాట జరగటంతో పలువురికి గాయాలయ్యాయని చెప్పారు. టాక్సిక్ చిత్ర యూనిట్‌పై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఘనంగా శివగంగేశ్వరస్వామి

## ఆలయ మంటప ప్రారంభోత్సవం

- పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.

**వరంగల్, విశాలజ్యోతి:**


బీజేపీ జిల్లా నాయకులు షేర్ల అనిల్ ఆహ్వాన మేరకు స్విమ్మర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దామెర చెరువు గట్టు పైన అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసిన శివగంగేశ్వర స్వామి ఆలయ మంటప ప్రారంభోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంట రవికుమార్ హాజరై శివగంగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ గారు మాట్లాడుతూ హిందూ ధర్మం అనేది కేవలం ఒక మతం మాత్రమే కాదని, సనాతన సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప జీవన విధానమని అన్నారు. మన పూర్వీకులు అందించిన ఆధ్యాత్మిక సంపదను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాకుండా, ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలకు కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. యువతకు మన సనాతన ధర్మం గొప్పతనాన్ని తెలియజేస్తూ, దేవాలయాల పరిరక్షణ, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. శివగంగేశ్వర స్వామివారి ఆశీస్సులతో నగర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కల్పనకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. భక్తి, ఆధ్యాత్మికతను పెంపొందించే కార్యక్రమాలను నిర్వహిస్తున్న షేర్ల అనిల్ మరియు స్విమ్మర్ అసోసియేషన్ సభ్యులను ఆయన అభినందించారు.



# జనసంద్రంగా మారిన ఏడుపాయల

**పాపన్నపేట :** మెదక్ జిల్లా పాపన్నపేటలోని ఏడుపాయల వన దుర్గమ్మ ఆలయం ఆదివారం వేలాది భక్తు లతో జనసంద్రంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మంజీరా పాయల్లో స్నానాలు చేసి, అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు శంకం శర్మ, పార్థివ శర్మ దుర్గమ్మకు పూజలు చేసి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.
ఒడిబియ్యం పోసి, బోనాలు తీసి భక్తులు మొక్కులు చెల్లించుకు న్నారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నర్సింలు, బత్తిని రాజు, బ్రహ్మచారి, యాదగిరి నరేష్ తదితరులు ఏర్పాట్లు చేశారు. పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.



# రేపు వేలాది మందితో భారీ ప్రదర్శన

## ఆటో కార్మిక సంఘాల నేతల భేటిలో వేముల మారయ్య

**హైదరాబాద్ :** తెలంగాణ భవన్ లో వివిధ ఆటో కార్మిక సంఘాల నేతలు సమావేశమయ్యారు. తర్వా త మీడియా ప్రతినిధులతో మాట్లాడారుఆటో కార్మిక జే ఏ సి చైర్మన్ ,బీ ఆర్ టీ యూ ఆటో కార్మిక సంఘం అధ్యక్షుడు వేముల మారయ్య మాట్లాడు తూ.. నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికు లు సమ్మెలోకి వెళ్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఆటో డ్రైవర్లకు అనేక హామీలు ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతుంది. ఆటో డ్రైవర్లకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు. ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసామని ఈ ప్రభుత్వం మోసం చేసింది. ఏడాదికి 12 వేల రూపాయలు ఆటో డ్రైవర్లకు ఇస్తామని మోసం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు 5 లక్షల ప్రమాద భీమా ఉండేది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రూ. 5 లక్షల ప్రమాద భీమా ఎత్తేసింది. రేపు వేలాది మంది తో సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్ వరకు భారీ ప్రదర్శన. జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ దిష్టి బొమ్మలు దగ్ధం చేయాలని పిలుపునిసున్నామన్నారు. రాష్ట్ర ప్రజ లందరూ రేపటి బంద్ కు సహకరించా లని విజ్ఞప్తి చేస్తున్నాము. రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల మంది ఆటో డ్రైవర్లు ఉన్నారు. ఆటో డ్రైవర్లకు ఎటువంటి సంక్షేమ పథకాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వమే ప్రత్యేక ఆన్‌లైన్ యాప్ తెచ్చి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి. రేపటి సమ్మెను కొన్ని సంఘాలు తప్పుదోవ పట్టిస్తు న్నాయి. దయచేసి ఆటో డ్రైవర్లు ఎవరు ఆ సంఘాల మాటలు నమ్మకండి. ఆటో డ్రైవర్లు రేపటి సమ్మెలో పాల్గొని విజయవంతం చేయా లని పిలుపునిస్తున్నాము.



# ఇది కదా ఐకమత్యం అంటే

## విద్యార్థిని అరెస్ట్ చేయబోయిన పోలీసులు అడ్డుకున్న తోటి విద్యార్థులు

సీఎం రేవంత్ రెడ్డి తెచ్చిన శక్తి స్కీమ్ తీసేయాలని, జీవో 97 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కొద్ది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా పాలిటెక్నిక్ కాలేజీల విద్యార్థులునిరసన చేపడుతున్నారు. ప్రభుత్వానికి వ్యతిరకేంగా శాంతియుతంగా విభిన్న రూపాల్లో ఆందోళనలు చేపడుతూ తమ పరిణితిని చాటుతున్నారు. తాజాగా విద్యార్థులు తీసుకున్న పలువురి అభిమానాన్ని చూరగొంది. వివరాల్లోకి వెళ్తే.. సూర్యాపేటచౌరస్తాలో శాంతి యుతంగా పాలిటెక్నిక్ విద్యార్థులు నిరనస తెలుపుతున్నారు. ఈ క్రమంలో ఓ విద్యార్థిని పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయబోయారు. గమనించిన తోటి విద్యార్థినులు ఒక్కసారిగా వలయంగా ఏర్పడి నీకు మేమున్నామంటూ పోలీసులను అడ్డుకున్నారు. పోలీసులకు, విద్యార్థులకు మధ్య తోపులాట జరిగింది. విద్యార్థుల ఐకమత్యం ముందు పోలీసులు వెనుదిరాగాల్సి వచ్చింది.



# నిజామాబాద్ అభివృద్ధే ధ్యేయం అన్ని రంగాల్లో

## ముందుకు తీసుకెళ్తాం మహేశ్ కుమార్ గౌడ్

**నిజామాబాద్:** జిల్లాలో అన్ని రంగా ల్లో అభివృద్ధి చెందాలనే తపనతో ముందుకు సాగుతున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాకు ఇంజినీరింగ్, వ్యవసాయ కళాశాల తీసుకొచ్చామని, ఇప్పటికే తరగతులు ప్రారంభమయ్యాయని తెలిపారు. లింబాద్రి గుట్టపై గెస్ట్‌హౌస్ నిర్మాణం చేపడుతున్నామని, రాష్ట్రంలో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్లు నిజామాబాద్ జిల్లాకే మంజూరు చేశామని చెప్పారు. హైదరాబాద్ తరహాలో నిజామాబాద్‌లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఇందిరమ్మ టవర్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. మాస్టర్ ప్లాన్ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించామని తెలిపారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితో పాటు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తున్నామని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. చేయ లేక పోయారని, ఇప్పుడు సంస్కారహీనంగా మాట్లాడుతున్నారని విమర్శించారు.




# 50 గజాల్లో ఏడంతస్తుల భవనం కూలిన ఘటనలో సీఎంసీ చర్యలు టౌన్‌ప్లానింగ్ అధికారిపై వేటు

**కొండాపూర్:** హైదరాబాద్ గచ్చిబౌలి పరిధిలోని అంజయ్యనగర్‌లో అనుమతులు లేకుండా నిర్మించిన గ్రౌండ్ ప్లస్ ఆరు అంతస్తులు, పెంట్‌హౌస్ ఉన్న భవనం కుప్పకూలి ఇద్దరు మృతి చెందిన ఘటనపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) చర్యలు చేపట్టింది. ఈ ఘటనకు సంబంధించి మాదాపూర్ సర్కిల్--50 టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ప్రొఫెషనల్ ఆఫీసర్ (టీపీబీఓ) యు సంతోష్ కుమార్‌ను సస్పెండ్ చేస్తూ సీఎంసి కమిషనర్ జీ శ్రీజన ఆదేశాలు జారీ చేశారు. అనధికారికంగా కొనసాగుతున్న నిర్మాణాన్ని అడ్డుకోవడంలో అధికారి విఫలమయ్యారని, దీంతో ప్రాణనష్టం సంభవించడంతో పాటు పక్కనే ఉన్న భవనం దెబ్బతిన్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంపై క్రమశిక్షణ చర్యలు చేపట్టనున్న నేపథ్యంలో సంతోష్ కుమార్ సస్పెండ్ తక్షణమే అమలులోకి వస్తుందన్నారు. సస్పెన్షన్ కాలంలో ఆయన హెడ్ క్వార్టర్స్ స్థానిక పరిధిలోనే ఉండాలని, ఉన్నతాధికారి ముందస్తు అనుమతి లేకుండా హెడ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఆదేశించారు. నిబంధనల ప్రకారం సస్పెన్షన్ కాలానికి జీవన భృతి చెల్లించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**భవన నిర్మాణదారులపై క్రిమినల్ కేసులు...**

గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో భవనం కూలిన ఘటనపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్‌ప్లానింగ్ అధికారులు రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు. భవన యజమానులు ఫర్హీన్ సిద్ధిఖ్, మహ్మద్ సాజిద్‌లు అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు. నాణ్యత లేని నిర్మాణ సామగ్రి, సాంకేతిక పర్యవేక్షణ లేకపోవడం వల్లే భవనం కూలినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఘటనలో ఇద్దరు మృతి చెందగా, పక్క భవనంలోని ఒకరు గాయపడినట్లు అధికారులు తెలిపారు. యజమానులపై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులు కోరారు. హైదరాబాద్ లోని గచ్చిబౌలిలో అంజయ్యనగర్‌కు చెందిన సాజిద్ స్థానిక మాజీ కార్పొరేటర్‌కు అనుచరుడిగా చెలామణి అవుతున్నాడు. స్థానికంగా స్థల యజమానులు, బిల్డర్లకు దళారీగా వ్యవహరిస్తూ అధికారుల నుంచి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా వ్యవహారాలను చక్కబెడుతుంటాడు. కొంతకాలంగా తానే బిల్డర్‌గా అవతారమెత్తి చిన్న చిన్న ప్లాట్లు కొని భవనాలు కట్టి విక్రయిస్తున్నాడు.
ఈ క్రమంలోనే ప్రస్తుతం అంజయ్యనగర్‌లో 50గజాల స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఏడంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నాడు. ఇప్పుడు ఈ భవనమే శనివారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఒక్కసారిగా కుప్పకూలింది. మధ్యప్రదేశ్ నుంచి ఉపాధి కోసం వచ్చిన కార్మికులు ఉమేశ్‌కార్(34), మోపత్(42) ఈఘటనలో మృతి చెందారు. వీరిలో ఒకరు ఎలక్ట్రీషియన్ కాగా, మరొకరు టైల్స్ పనిచేస్తున్నట్టుగా సమాచారం. మరోవైపు ఈ భవనం పక్కనే ఉన్న జయదర్శిని రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ వైపు కూలడంతో కొంత దెబ్బతిన్నది. భవన శిథిలాలు పడటంతో నాలుగో అంతస్తులో ఉన్న దంపతులు రమణారెడ్డి, సంయుక్త గాయపడ్డారు. వీరిని స్థానిక దవాఖానకు తరలించారు. ఇదిలా ఉండగా శిథిలాల కింద ఇంకా ఎవరైనా ఉన్నారా అనే దానిపై స్పష్టత రాలేదు.
మున్సిపల్, హైడ్రా బృందాలు శిథిలాలను తొలగిస్తున్నాయి. శిథిలాల కింద ఉన్న వారిని గుర్తించేందుకు డ్రోన్‌లతో పాటు జాగిలాలను రంగంలోకి దింపారు.

# రాహుల్ గాంధీకి దమ్ముంటే తెలంగాణలో

## ఛత్రోంకీ గూంజ్ పెట్టాలి రాంచందర్‌రావు

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి దమ్ముంటే తెలంగాణలో ఛత్రోంకీ గూంజ్ పెట్టాలని ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్. రామచందర్ రావు సవాల్ విసిరారు. తెలంగాణకు రావాలని రాహుల్ గాంధీని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణకు రాహుల్ గాంధీని ఒక్క విద్యార్థి కూడా రానివ్వడని అన్నారు. తెలంగాణలో అడుగుపెడితే రాహుల్ గాంధీని విద్యార్థులే అడ్డుకుంటారని తెలిపారు. గతంలో హైదరాబాద్‌కు వచ్చిన రాహుల్ గాంధీ.. విద్యార్థులకు ఇచ్చిన హామీలు మరిచిపోయారని ఆయన పేర్కొన్నారు. ఆదివారం న్యూఢిల్లీలో ఎన్ రాంచందర్ రావు ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యార్థుల సమస్యలపై బీజేపీ కార్యాలయం ముందు రెండు రోజులు నిరాహార దీక్ష చేస్తామని స్పష్టం చేశారు.
ఫీజు రీయింబర్స్‌మెంట్, పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై ఈ దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ. 12 వేల కోట్లు ఉన్నాయని చెప్పారు. సిబ్బందికి విద్యాసంస్థలు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తమ నిరాహార దీక్షకు పోలీసులు అనుమతి ఇవ్వడం లేదన్నారు. పోలీసుల అనుమతి లేకున్నా.. పార్టీ కార్యాలయంలోనే తమ దీక్ష చేపడతామని ప్రకటించారు.



# గుడ్ న్యూస్ నామినేటెడ్ పదవుల

## భర్తీపై మహేశ్ గౌడ్ కీలక ప్రకటన

**నిజామాబాద్ జిల్లా :** నామినేటెడ్ పదవుల భర్తీపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కీలక ప్రకటన చేశారు. సెప్టెంబర్‌లో నామినేటెడ్ పదవుల భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. 70 నుంచి 80 శాతం పదవులు పాత కార్యకర్తలకే ఇస్తామని మాటిచ్చారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లతో మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈరోజు (ఆదివారం) నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా మహేశ్ గౌడ్ , ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. పలు కీలక అంశాలపై మహేశ్ గౌడ్ కాంగ్రెస్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

**20 శాతం పదవులు కొత్త వారికి ఇస్తాం..**

20 శాతం పదవులు కొత్త వారికి ఇస్తామని మహేశ్ గౌడ్ తెలిపారు. పార్టీకి కొత్త రక్తం కూడా అవసరమని వెల్లడించారు. పదవుల భర్తీలో గతంలో కొన్ని తప్పిదాలు జరిగాయని చెప్పారు. ఇక నుంచి భర్తీ చేసే పదవుల్లో కమిట్‌మెంట్ ఉన్న కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తామని భరోసా కల్పించారు. సంక్షేమం, అభివృద్ధిలో ఏ రాష్ట్రం తెలంగాణకు పోటీలో లేదని అన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూలత ఉందని చెప్పారు. కార్యకర్తల కష్టం వల్లే అధికారంలోకి వచ్చామని అన్నారు. దోచుకోవడం, దాచుకోవడం బీఆర్ఎస్ నైజమని విమర్శించారు. తీసుకెళ్లాలని మహేశ్ కుమార్ గౌడ్ దిశానిర్దేశం చేశారు.

# ఏపీ మద్యం రవాణా స్కామ్

## మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరరావు అరెస్ట్



ఆంధ్రప్రదేశ్ మద్యం రవాణా స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు వైసీపీ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వం రావును అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఇదే కేసుకు సంబంధించి ముగ్గురు నిందితులను ఇప్పటికే ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో కారుమూరి సునీల్ కూడా ఉన్నారు. నిందితులందరూ వైసీపీ హయాంలో ఏపీ లిక్కర్ రవాణాలో అక్రమాలకు పాల్పడినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. కాంట్రాక్టుల ద్వారా రూ.28 కోట్ల వరకు ముడుపులు తీసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. కుంభకోణం ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.195.33 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు తేల్చారు. సిగ్మా, సుదర్శన్ కన్‌స్ట్రక్షన్ కంపెనీలకు మద్యం రవాణాలో అక్రమాలు జరిగినట్లు.. సుదర్శన్ కన్‌స్ట్రక్షన్‌కు కాంట్రాక్టులు ఇప్పించేందుకు రూ.28 కోట్ల ముడుపులు తీసుకున్నట్లు అధికారులు ఆధారాలు సేకరించారు. రవాణా ద్వారా వచ్చిన ఆదాయంలో 96 శాతం సిండికేట్ ఖాతాలకు వెళ్లగా.. సిగ్మా సంస్థకు 4 శాతం ముడుపులు మళ్లించినట్లు ఈడీ అధికారులు గుర్తించారు.

# వెలిగొండ నిర్మాణంతో

## నిర్వాసితుల జీవితాల్లో వెలుగు లంక దినకర్



**అమరావతి :** వెలిగొండ ప్రాజెక్టుతో ఫ్లోరైడ్, కరువు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిసుందని 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంక దినకర్ తెలిపారు. ఆదివారం రాజధాని అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. ఏపీకి పోలవరం ప్రాజెక్టు జీవనాడి అయితే ప్రకాశం జిల్లాకు వెలిగొండ ప్రాజెక్టు అలాంటిందని అభివర్ణించారు. దాదాపు మూడు దశాబ్దాల కలగా ఉన్న వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణంతో.. నిర్వాసితుల జీవితాల్లో వెలుగు వచ్చిందన్నారు. సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలకు వెలిగొండతో నీటి లభ్యత పెరుగుతుందని వెల్లడించారు. పోలవరం - బొల్లాపల్లి - వెలిగొండ అనుసంధానంతో దీర్ఘకాలిక నీటి భద్రత సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వెలిగొండ నిర్వాసితులకు చెల్లించాల్సిన రూ.888.55 కోట్లలో రూ.768 కోట్లు ఇప్పటికే విడుదల చేశామని గుర్తు చేశారు. రెండు నెలల్లో 6,206 నిర్వాసిత కుటుంబాలకు మూడు విడతల్లో పరిహారం చెల్లింపు చేస్తామన్నారు. వెలిగొండ ప్రాజెక్టుతో 25 లక్షల మందికి తాగునీరు, 4.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. దొనకొండ, కనిగిరి పారిశ్రామిక ప్రాంతాలకు నీటి లభ్యతతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ధీమా వ్యక్తం చేశారు. 2024లో పనులు పూర్తి కాకుండానే వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశామంటూ వైఎస్ జగన్ ప్రకటించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగాయని వివరించారు. రెండేళ్లలో వెలిగొండ రెండో దశ పనులు పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. బొల్లాపల్లి మీదుగా గోదావరి జలాలను వెలిగొండకు అనుసంధానం చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు డబుల్ ఇంజిన్ సర్కార్ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని లంక దినకర్ వెల్లడించారు.

# భక్తుల సౌకర్యమే లక్ష్యంగా పుణ్యక్షేత్రాలకు

## రహదారుల అనుసంధానం



**అమరావతి:** రాష్ట్రంలో ఆధ్యాత్మిక పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రముఖ ఆలయాలు, పుణ్య క్షేత్రాలకు రహదారులు అనుసంధానించాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంకల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 100కుపైగా ప్రధాన ఆధ్యాత్మిక క్షేత్రాలకు గ్రామీణ రహదారుల అనుసంధానం చేసేందుకు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా సుమారు రూ.120 కోట్ల అంచనా వ్యయంతో 205 కిలోమీటర్ల పొడవున ప్రధాన ఆలయ అనుసంధాన రహదారులను అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందించారు.
దీంతో మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రముఖ దేవాలయాలకు భక్తులు సులభంగా చేరుకోగలుగుతారు. ఐఎస్ జగన్నాథపురం, అహోబిలం తదితర నరసింహ క్షేత్రాలతోపాటు వాడపల్లి కరకట్ట మార్గం, అర్ధగిరి, గంగమ్మ జాతర రోడ్లకు కొత్త కళ రానుంది. శ్రీ సత్య సాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా రోడ్ల నిర్మాణానికి రూ.30 కోట్లు కేటాయించారు. అందులో 40 శాతం రోడ్ల నిర్మాణం పూర్తయింది.

# శబరిమలలో తెలుగు స్వాముల సమస్యలను

## ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం భానుప్రకాశ్ రెడ్డి



**విజయవాడ:** కేరళంలోని శబరిమలలో అయ్యప్ప స్వామి వారి దర్శనం కోసం వెళ్లే తెలుగు స్వాములు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి తెలిపారు. ఆ భక్తుల సమస్యల పరిష్కారానికి తాము చిత్తశుద్ధితో పని చేస్తామన్నారు. శబరిమలలో అయ్యప్ప స్వాములు ఎదుర్కొన్న సమస్యలు.. మొత్తం హిందువులు ఎదుర్కొంటున్న సమస్యలాగా చూడాలని పేర్కొన్నారు. ఆదివారం విజయవాడలో శబరిమల యాత్రకు వెళ్లే ఏపీలోని అయ్యప్ప భక్తుల సమస్యల పరిష్కారం కోసం సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ భూమి మీద పుట్టడమే మనం చేసుకున్న అదృష్టం అని తెలిపారు. కేరళంలో భక్తులు పడుతున్న బాధలు తాను అనుభవించానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. కేరళంలో ఉన్నది మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదని పేర్కొన్నారు. మనం చెప్పేది వింటారు.. కానీ ఏమి చేయరని ఆ రాష్ట్ర ప్రభుత్వ తీరును ఆయన ఎండగట్టారు. తిరుమల తిరుపతి దేవస్థానం నగదు కేవలం హైందవ కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలని తాను కోర్టుకు కూడా వెళ్లానని గుర్తు చేశారు.
తిరుమలలోని శ్రీవేంకటేశ్వర స్వామి వడ్డీ కాసుల వాడే కానీ.. వడ్డీ వసూల్ చేసే వాడు కాదన్నారు. హిందూవుల సమస్యల పోరాడడానికి రాముడు అయినా కావాలి.. పరశ రాముడు అయినా కావాలని పేర్కొన్నారు. హిందూ దేవాలయాల వద్ద వ్యాపారాలు చేసే వాళ్లు.. హిందువులే ఉండాలని టీటీడీ మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఏపీ ఆయుష్‌కు భారీ ఊతం రూ.185.75 కోట్ల

## వార్షిక ప్రణాళికకు కేంద్రం ఆమోదం




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో ఆయుష్ వైద్య రంగానికి భారీ ప్రోత్సాహం లభించింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో ఆయుష్ విభాగానికి రూ.185.75 కోట్లతో వార్షిక ప్రణాళికకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఏపీ ఆయుష్ చరిత్రలోనే తొలిసారిగా 2024-25 నుంచి 2026-27 వరకు కలిపి మొత్తం రూ.434 కోట్ల కేటాయింపులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గతంలో 2014-15 నుంచి 2023-24 వరకూ పదేళ్లలో ఆయుష్‌కు రూ.120.17 కోట్లు మాత్రమే కేటాయించగా.. తాజాగా మూడేళ్ల కాలానికే భారీగా నిధులు మంజూరు కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రంలో ఆయుష్ వైద్య సేవలను మరింత విస్తరించడం, ప్రజలకు మెరుగైన ప్రత్యామ్నాయ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ నిధులను వినియోగించనున్నారు. తాజా కేటాయింపుల్లో భాగంగా ఐటీడీఏ ప్రాంతాల్లో 19 మొబైల్ మెడికల్ యూనిట్ల ఏర్పాటు, ఆయుష్ డిస్పెన్సరీల ఆధునికీకరణ, ఆల్కహాల్ డీ-అడిక్షన్ కేంద్రాల ఏర్పాటు, యోగా వెల్నెస్ కేంద్రాల అభివృద్ధితో పాటు ఇతర మౌలిక వసతుల కల్పనకు నిధులు వినియోగించనున్నారు.
రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువయ్యేలా ఈ ప్రణాళిక ఉపయోగపడనుంది. ఆయుష్ రంగానికి భారీగా నిధులు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వం తర పున మంత్రి సత్య కుమార్ కృతజ్ఞతలు తెలి పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌తో రాష్ట్రంలో వైద్య రంగం అనూహ్యంగా అభి వృద్ధి చెందుతోందని, ఆధునిక వైద్యంతో పాటు ఆయుష్ సేవలను కూడా బలోపేతం చేస్తూ ప్రజారోగ్యానికి మరింత ప్రాధాన్యత ఇస్తు న్నామని మంత్రి పేర్కొన్నారు.

# అల్పపీడన ప్రభావం ఏపీలో వర్షాలు




**అమరావతి:** బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో ఉత్తరాంధ్రలో వర్షాలు కురుస్తాయని ఆంధ్రప్రదేశ్ హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. వానలు పడే నేపథ్యంలో ఆయా జిల్లాల యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తీరప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సముద్రం అలజడిగా ఉండే అవకాశం ఉందని హోం మంత్రి అనిత వెల్లడించారు. మత్స్యకారులు వాతావరణ శాఖ హెచ్చరికలను పాటించి వేటకు వెళ్లొద్దని ఆదేశించారు. తీరప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మార్గనిర్దేశం చేశారు. ఈ క్రమంలో పోలీస్, రెవెన్యూ, మత్స్యశాఖ, విపత్తుల నిర్వహణ శాఖలు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణే ప్రథమ ప్రాధాన్యమని తెలిపారు. వాతావరణ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని హోం మంత్రి అనిత ఆదేశించారు.

# జగ్గయ్యపేట సీఐ తీరుపై మంత్రి

## అనగాని సత్యప్రసాద్ ఆగ్రహం



**కృష్ణా జిల్లా:** జగ్గయ్యపేట సీఐ తీరుపై మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతలకు సీఐ వెంకటేశ్వర్లు అతిగౌరవం చూపించారని ఫిర్యాదులు అందడంతో సీరియస్ అయ్యారు. వివాహ వేడుకలో వైసీపీ నేతలు వెలంపల్లి శ్రీనివాస్, దేవినేని అవినాశ్‌కు సీఐ ప్రాధాన్యం ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. మంత్రి కాన్వాయ్ ఉన్నా వాహనాలను సీఐ ఎందుకు క్లియర్ చేయలేదని నిలదీశారు. అంగరక్షకుడిని పంపిన తర్వాతే మంత్రి వద్దకు సీఐ వచ్చారని మంత్రి అన్నారు. తాను అన్నీ చూస్తున్నానని.. ప్రభుత్వం మారిందయ్యా అంటూ మంత్రి వ్యాఖ్యానించారు. సీఐ తీరుపై పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబుకు మంత్రి ఫిర్యాదు చేశారు. సీఐతో మాట్లాడి కమిషనర్ వివరణ తీసుకున్నారు. ప్రముకుల పర్యటనల్లో ప్రొటోకాల్ తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. గతంలో వెలంపల్లి మంత్రిగా ఉన్న సమయంలో విజయవాడ వన్‌టౌన్ సీఐగా వెంకటేశ్వర్లు పనిచేసిన విషయం తెలిసిందే.

# విశాఖలో సందడిగా సండేస్ ఆన్ సైకిల్

## ఆర్కే బీచ్‌లో బ్రిక్స్ దేశాల మంత్రుల సైక్లింగ్



**విశాఖపట్నం:** బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో విశాఖ ఆర్‌కే బీచ్‌లో ఉదయం 'సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమం సందడిగా సాగింది. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో పాటు బ్రిక్స్ దేశాలకు చెందిన క్రీడా శాఖ మంత్రులు, అధికారులు సైక్లింగ్‌లో పాల్గొన్నారు. వారితో పాటు నగరవాసులు భారీ సంఖ్యలో సైకిళ్లపై బీచ్‌కు చేరుకుని కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయ మాట్లాడుతూ.. బ్రిక్స్ సదస్సులో భాగంగా ఆర్‌కే బీచ్‌లో క్రీడా శాఖ మంత్రులతో కలిసి సైక్లింగ్ చేసినట్లు తెలిపారు. 'ఫిట్ ఇండియా' కార్యక్రమంలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రధాని మోదీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా 'సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 1,800 నగరాల్లో మిలియన్ల మంది ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని వెల్లడించారు. సైక్లింగ్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, అదే సమయంలో కాలుష్యాన్ని తగ్గించేందుకూ దోహదపడుతుందన్నారు. ప్రజలు నిత్య జీవితంలో సైక్లింగ్‌ను భాగం చేసుకోవాలని కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయ సూచించారు. కాగా, ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్సీ చిరంజీవి రావు, ఏపీ క్రీడా శాఖ అధికారులు పాల్గొన్నారు. బీచ్ రోడ్డుపై మంత్రులు, అధికారులు, ప్రజలు కలిసి సైక్లింగ్ చేయడంతో సందడి నెలకొంది.

# వెలిగొండ ప్రాజెక్ట్ ఆఖరి లబ్ధిదారుడి వరకూ

## పరిహారం అందిస్తాం మంత్రి డీబీవీ స్వామి



**ప్రకాశం:** వెలిగొండ ప్రాజెక్టుకు ఈనెల 31వ తేదీన సీఎం చంద్రబాబు నీళ్లు విడుదల చేస్తారని ఏపీ మంత్రి డోలా బాలవీరాంజ వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం వెలిగొండకు నీళ్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లాలో మంత్రి డీబీవీ స్వామి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 1996లో సీఎం చంద్రబాబు వెలిగొండకు శంకుస్థాపన చేశారని మంత్రి ప్రస్తావించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఈ ప్రాజెక్టు పనులు పూర్తి కాకుం డానే ప్రారంభించారని అన్నారు. నిర్వాసి తులకు మూడు విడతలుగా పరిహారం పంపి ణీ చేశామని వెల్లడించారు. ఆఖరి లబ్ధిదారుడి వరకూ పరిహారం అందిస్తామని మాటిచ్చారు. శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రే వెలిగొం డను ప్రారంభిస్తున్నారని చెప్పుకొచ్చారు. పోలవరం ఎడమ కాలువ నుంచి కూడా నీళ్లు ఇస్తున్నామని తెలపారు. సీఎం చంద్రబాబు అపర భగీరథుడిగా మహాయజ్ఞం చేస్తున్నారని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు.

# మా ప్రభుత్వంలో విద్య వైద్యంపై

## ప్రత్యేక దృష్టి పెట్టాం కోటంరెడ్డి



**నెల్లూరు:** కూటమి అధికారంలోకి వచ్చాక విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. నెల్లూరు జీజీహెచ్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జెన్ జీ ఐఐటీ స్కాలర్‌ను ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఆయా సమస్యలపై ప్రజలు 'నన్ను ప్రశ్నించవచ్చు' అనే కార్యక్రమం శ్రీకారం చుట్టానని ప్రస్తావించారు. నెల్లూరు జీజీహెచ్‌లో ఆయా సమస్యలపై వరంగల్ ఐఐటీలో పీహెచ్‌డీ స్కాలర్ శ్రీహరి తనకు మెసేజ్ చేశారని ఎమ్మెల్యే కోటంరెడ్డి తెలిపారు. జీజీహెచ్‌లో సౌకర్యాలపై దృష్టి పెట్టాలని కోరాం న్నారు. ఈ విషయంపై తాను వెంటనే సమీక్షించానని అన్నారు. జీజీహెచ్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని నిర్ణయించామని చెప్పారు. జీజీహెచ్‌లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి రఘురాం రెడ్డి, ఇస్కాన్ రామ కృష్ణా రెడ్డి దాతలు ముందుకు వచ్చారని వెల్లడించారు. రూ.కోటి వ్యయంతో అభివృద్ధి పనులకు జెన్ జీ శ్రీహరి శంకుస్థాపన చేశారని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.

# ఏఈ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం

## చూస్తే కఠిన చర్యల మంత్రి గొట్టిపాటి

**అమరావతి:** వివిధ విద్యుత్ రంగ సంస్థల్లో నిర్వహించే ఏఈ ఉద్యోగాల నియామక పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వ్యాఖ్యానించారు. 629 ఉద్యోగాలకు లక్షమందికి పైగా దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. అమరావతి వేదికగా మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. తమ ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా రేపు నిర్వహిస్తున్న పరీక్షను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏఈ ఉద్యోగాలపై చెప్పే చెప్పుడు మాటలు, ప్రలోభాలను అభ్యర్థులు ఎవ్వరూ నమ్మొద్దని పేర్కొన్నారు. ఈ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా నిరుద్యోగులను మోసాగించాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి గొట్టిపాటి హెచ్చరించారు. ఏఈ ఉద్యోగాల పేరుతో ఎవరైనా ప్రలోభ పెడుతుంటే అభ్యర్థులు కూడా నేరుగా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యుత్ రంగంలో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందుతాయని వివరించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తోందని పేర్కొన్నారు.

"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.